**ప్రధాన మంత్రికి ఇథియోపియా అత్యున్నత పురస్కారం ప్రదానం (డిసెంబర్ 16, 2025)**

డిసెంబర్ 16, 2025

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 16-17 డిసెంబర్ 2025 తేదీలలో ఇథియోపియాకు తన మొదటి ద్వైపాక్షిక పర్యటనను నిర్వహించారు. ఈ రోజు అడిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించబడిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో, ప్రధాన మంత్రి గౌరవనీయులైన డాక్టర్ అబి అహ్మద్ భారతదేశం-ఇథియోపియా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఆయన చేసిన కృషి మరియు అంతర్జాతీయ స్థాయి నాయకుడిగా తన దూరదృష్టిగల నాయకత్వానికి గుర్తింపుగా ఇథియోపియా అత్యున్నత పురస్కారం అయిన 'గ్రేట్ హానర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా'ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి ప్రదానం చేశారు.

2. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచంలోని అత్యంత ప్రాచీన నాగరికతల నుండి పురస్కారం అందుకోవడం తనకి ఎంతో గౌరవం అని, మరియు తాను ఎంతో వినయం మరియు కృతజ్ఞతతో ఈ పురస్కారాన్ని స్వీకరిస్తున్నానని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. ఈ గౌరవం అందించినందుకు ప్రధానమంత్రి డాక్టర్ అబీ మరియు ఇథియోపియా ప్రజలకు ప్రధాన మంత్రి మోదీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ ఐక్యత, స్థిరత్వం మరియు సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే ప్రధాన మంత్రి డాక్టర్ అబి నాయకత్వాన్ని మరియు ఆయన చేపట్టిన కార్యక్రమాలను ప్రధాన మంత్రి ప్రశంసించారు. దేశ నిర్మాణంలో జ్ఞానం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇథియోపియా యొక్క పురోగతి మరియు అభివృద్ధికి దోహదపడేలా ఎన్నో సంవత్సరాలుగా వారికి సేవలు అందించడం భారతీయ ఉపాధ్యాయులకు దక్కిన విశేషాధికారం అని ప్రధాన మంత్రి అన్నారు.

3.ప్రధాన మంత్రి మోదీ ఈ పురస్కారాన్ని - ఎన్నో ఏళ్లుగా ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించడానికి  కృషి చేసిన -భారతీయులు మరియు ఇథియోపియన్లు అందరికీ అంకితం చేశారు మరియు ఈ గౌరవం అందించినందుకు 1.4 బిలియన్ భారతీయుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కార ప్రదానం అనేది భారతదేశం మరియు ఇథియోపియా మధ్య సన్నిహిత భాగస్వామ్యంలో మరియు గ్లోబల్ సౌత్ యొక్క సానుకూల ఎజెండాను మరింత ముందుకు

తీసుకెళ్ళడంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ప్రధాన మంత్రి యొక్క పూర్తి వ్యాఖ్యలను ఇక్కడ చూడవచ్చు. [లింక్ చేయండి]

**అడిస్ అబాబా**

డిసెంబర్ 16, 2025